# Visit of Federal Minister for Foreign Affairs of the Federal Republic of Germany to India (December 05-06, 2022)

December 01, 2022

# భారత్‌లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ విదేశీ వ్యవహారాల ఫెడరల్ మంత్రి పర్యటన (డిసెంబర్ 05-06, 2022)

డిసెంబర్ 01, 2022

1. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ విదేశీ వ్యవహారాల ఫెడరల్ మంత్రి గౌరవనీయ Ms. అనాలేనా బేయర్‌బాక్ 2022 డిసెంబర్ 05-06 తేదీల్లో భారత్‌లో అధికారికంగా పర్యటించనున్నారు.

2. న్యూఢిల్లీలో బస చేసే సందర్భంగా Ms. బేయర్‌బాక్‌తో 2022 డిసెంబర్ 05న విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇరువురు మంత్రులు పరస్పర ప్రయోజనాలు ఇమిడి ఉన్న ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలను చర్చిస్తారు.

3. వ్యూహాత్మక భాగస్వాములైన భారత్, జర్మనీ మధ్య ఉమ్మడి విలువలు, లక్ష్యాల ఆధారిత దీర్ఘకాలిక సంబంధాలు ఉన్నాయి. 2021తో ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు అయిన సందర్భాన్ని జరుపుకున్నాయి. భారత్, జర్మనీ మధ్య ఈ ఏడాది పలు అత్యున్నత స్థాయి పర్యటనలు జరిగాయి. భారత్-జర్మనీ అంతర్-ప్రభుత్వాల సంప్రదింపుల కోసం 2022 మే 02న ప్రధాని బెర్లిన్‌లో పర్యటించారు. ఆ తర్వాత, గౌరవనీయ చాన్సలర్ షోల్జ్ ఆహ్వానం మేరకు భాగస్వామ్య దేశం హోదాలో జీ7 సదస్సు కోసం జర్మనీలోని ష్లోస్ ఎల్మావులో పర్యటించారు.

**న్యూఢిల్లీ**

**డిసెంబర్ 01, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.